## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:296 | బుధవారం,మే 28 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది

## అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం



- నేరస్థులు ఎక్కడున్నా వదిలి పెట్టం
- ఆసల్యమైనా శిక్ష నుంచి తప్పించుకోలేరు
- మహిళా సాధికారతకుప్రత్యేక కృషి
- నిజాయితీ రాజకీయాలే తెలుగుదేశం ఆస్తి
- ఏపార్టీలో అయినా టిడిపి వర్సిటీ విద్యార్థులే
- మహానాడు వేదికగా ఘాటు హెచ్చరికచేసిన చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. పేజి 2లో

### కడపలో తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నాం
### సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం
### ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం బాగా కలిసి వచ్చింది
### పీక కోస్తున్నా.. జై తెలుగుదేశంఅన్న చంద్రయ్య మనకు స్ఫూర్తి
### మహానాడు వేదికగా అధ్యక్షుడు చంద్రబాబు తొలి పలుకులు




మిగతాది 2లో

## అవినీతికి పెద్దనోట్లే అడ్డంకి



- రూ.500 నోట్లను రద్దుచేయాలి
- డిజిటల్ లావాదేవీలకు మార్చాలి
- అప్పుడే దేశంలో అవినీతి తగ్గుతుంది
- మహానాడు వేదికగా చంద్రబాబు వ్యాఖ్యలు

మిగతాది 2లో

## పేదలకు అండగా నిలిచింది తెలుగుదేశమే

**తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టిడిపి**
**భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదించిన లోకేశ్**

: పేదలకు కడుపు నిండా భోజనం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. కడపలో నిర్వహించిన మహానాడులో ఆయన మాట్లాడారు. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ తెదేపా అని అన్నారు. మనకు ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్త కాదు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా. అవి 1. తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2. యువగళం, 3. స్త్రీశక్తి, 4. పేదల సేవల్లో సోషల్ రీఇంజినీరింగ్, 5. అన్నదాతకు అండగా, 6. కార్యకర్తలే అధినేత. అన్ని రంగాల్లో మన తెలుగువారు ప్రపంచంలోనే ముందుండాలి. పని చేసేవారిని ప్రోత్సహిస్తాం. పేజి 2లో



## భూభారతి పేద రైతులకు చుట్టం: సీఎం రేవంత్‌రెడ్డి

భూభారతి.. పేద రైతులకు చుట్టమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భూభారతి, ఇందిరమ్మ ఇళ్లపై ఆయన సమీక్ష నిర్వహించారు.



మిగతాది 2లో

# సంపాదకీయం

## యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే

పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది.

ఇక్కడే మరొక బాధాకర పరిణామం%-%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి. భారత ఉపఖండంలో రాజకీయం ఇప్పటికీ మతోన్మాదం ప్రాతిపదికనే కొనసాగుతున్న మాట కాదనలేని సత్యం. కశ్మీర్ పరిణామాలకూ అదే ఇంధనమవుతున్నది. హిందూత్వ రాజకీయాల మత కోణం దేశ ప్రజల మధ్య సృష్టిస్తున్న విభజన గురించి వివరించనక్కరలేదు. మతపరంగానో, సరిహద్దు వివాదం పరంగానో యుద్ధం తలెత్తితే అవతలి దేశాన్ని చీల్చి చెండాడాలని, దాన్ని నామరూపాలు లేకుండా చేసేయాలని పళ్ళు పటపటా కొరకడాన్ని అటూ ఇటూ గల ప్రజలకు అలవాటు చేశారు.

భారత సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవానే యుద్ధాన్ని గురించి కొద్ది రోజుల క్రితమే మంచి మాటలు చెప్పారు. యుద్ధాలు బాలీవుడ్ సినిమాలు కావన్నారు, యుద్ధాల్లో ఎంతమంది చనిపోతారో, మరెంతమంది వికలాంగులై జీవితాంతం ఎడతెగని వ్యథను అనుభవిస్తారో గుర్తు చేశారు. కురుక్షేత్రం లాంటి యుద్ధ గాథలు సినిమాల్లో, నాటకాల్లో చూడ్డానికే బాగుంటాయి. ఒకరినొకరు నరుక్కోడం, శత్రువు రొమ్ము చీల్చి రుధిరమ్ము తాగడం వాస్తవంలో ఎంతమాత్రం కోరదగినవి కావు. ఇప్పుడు సరిహద్దుల రక్షణలో కన్నార్పకుండా కాపలా కాస్తున్నవారిలో, యుద్ధాల్లో ప్రాణాలు విడుస్తున్నవారిలో అత్యధికులు పేద బహుజనులే. ఉపాధి కరువై పొట్ట కూటి కోసం సైన్యంలో చేరుతున్నవారే ఎక్కువమంది. పహల్గాం ఉగ్ర దాడి బహు హేయమైనది. ఈ ఉన్మాదులు భారత, పాకిస్థాన్‌లు చేరువ కాకుండా అన్ని తంత్రాలను ప్రయోగిస్తున్నారు. రెండు దేశాల మధ్య మతపరమైన దూరాన్ని పెంచి దాన్ని అధిగమించడానికి వీలు లేని స్థాయికి తీసుకువెడుతున్నారు. భారత వ్యతిరేక ఉగ్రశక్తులకు పాకిస్థాన్ సైన్యం అండదండలు లభిస్తున్నాయి. అది పాక్ ప్రేరిత ఉగ్రవాదమే. అయితే ఈ విషయాన్ని మనం నమ్ముతున్నంతగా మిగతా ప్రపంచం నమ్మడం లేదు. మిగతా దేశాలు భారత్, పాకిస్థాన్లను ఒకేలా చూస్తున్నాయి. ఈ విషయాన్ని భారత పాలకులు తెలుసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌ను భారత్ గట్టి దెబ్బే తీసింది. అంతటితో ఆగకుండా పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలియజేయడానికి దేశ దేశాలకు పార్లమెంటు సభ్యుల బృందాలను పంపించడం బాగుంది. అయితే అది కూడా రాజకీయ విభేదాలకు దారి తీయడం బాధాకరం. పాకిస్థాన్‌పై బలంగా విరుచుకుపడ్డాం గాని పహల్గాం దాడి ముష్కరులను కనుక్కోడంలో జాప్యం జరుగుతున్నది. వారెవరో స్పష్టంగా తెలిస్తే బాగుంటుంది. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలని భావిస్తున్న దేశాల ప్రజలు యుద్ధోన్మాదంతో వూగిపోడం సరైనది కానే కాదు. ఇది రక్షణ ఖర్చును ఆకాశానికి చేర్చి ప్రజలను కనీస విద్య, వైద్యం కూడా దొరకని దారిద్ర్యంలో కూరుకుపోయేలా చేస్తుంది. వాస్తవానికి టెర్రరిజం సమస్య చాలా లోతైనది. ప్రపంచ పాలకులు ముఖ్యంగా అమెరికా ఇజ్రాయెల్ వంటి దేశాలు చిత్తశుద్ధితో ఆలోచిస్తే వాటి అసలైన మూలాలు కనిపిస్తాయి. భారత పాకిస్థాన్‌లకూ ఇదే వర్తిస్తుంది. టెర్రరిజం గాని, వామపక్ష ఉగ్రవాదం గాని ఊరకే ఆకాశం నుంచి ఊడిపడేవి కావు. మెజారిటీ, మైనారిటీలు హాయిగా శాంతియుత సహజీవనం చేస్తున్న చోట సెక్యులరిజం వర్ధిల్లుతున్న దేశంలో మతపరమైన మెజారిటీని మైనారిటీల మీదికి రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యమనిపించుకోదు. పాక్‌కు జీలం నది నీటిని ఆపడం గాని, ఘర్షణలకు కారణమయ్యారని భావించి వారి ఇళ్లు కూల్చి తల మీద కప్పు లేకుండా చేయడం గాని మానవీయమైన పనులు కావు. కక్ష కక్షనే ఇస్తుంది. ఉగ్రవాదానికి అది కూడా దారి తీస్తుంది. మన దేశంలో అధిక సంఖ్యాకుల మతస్వామ్యం వంటిదే రాజ్యమేలుతున్నది. వక్ఫ్ బిల్లులో మోదీ ప్రభుత్వం తేదలిచిన మార్పులను సెక్యులర్ రాజ్యాంగ రక్షకురాలైన సుప్రీంకోర్టు తీవ్రంగా ప్రశ్నించడమే ఇందుకు నిదర్శనం. ఉగ్రవాదం క్రూరమృగం కంటే ప్రమాదకరమైనది. దాని నిజమైన మూలాలు తెలుసుకొని వాటిని నిర్మూలించినంతవరకూ పేట్రేగుతూనే ఉంటుంది. బలమైన శత్రువు నేరుగా బరి మీదికి వస్తాడు. తగిన బలం లేనివాడు దొంగదెబ్బ తీస్తాడు. హమాస్ ఒకసారి తమపై దాడి చేసిందని ఇజ్రాయెల్ గాజాలో ఇప్పటివరకు దాదాపు అరవై వేలమందిని హతమార్చింది. వారిలో ముక్కుపచ్చలారని పసి పిల్లలు, మహిళలే అధికులు. అయినా హమాస్ కాకపోతే మరో ఉగ్రవాద సంస్థ పుడుతూ ఉండడానికే ఆస్కారం ఎక్కువ. యుద్ధాలు అత్యంత ఖరీదైన ఆధునిక ఆయుధాల కొనుగోలును పెంచుతున్నాయి. దాని వల్ల కోట్లాది ప్రజలు బలవుతున్నారు. అమెరికన్ ఆయుధ కంపెనీల ఆదాయం ఆకాశానికి అంటుతున్నది. ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరా వల్ల 2024లో అమెరికన్ లాక్ హీడ్ కంపెనీ లాభాలు 14శాతం పెరిగాయి. ట్రంప్ పర్యటనలో అమెరికా నుంచి 152 బిలియన్ డాలర్ల ఆయుధాల కొనుగోలుకు సౌదీ అరేబియా ఒప్పందం కుదుర్చుకున్నది.

ఈ కొనుగోలును 600బిలియన్ డాలర్ల వరకూ తీసుకుపోడానికి ఒప్పందం కుదిరింది. భారతదేశం కూడా ఈ ఉచ్చులో చిక్కుకున్నది. ప్రధాని మోదీ అమెరికా ఆయుధ మార్కెట్లో చక్కర్లు కొడుతున్నారు. 2020 నుంచి 2025 వరకు భారతదేశం రక్షణ కోసం 350 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. పాకిస్థాన్ మిలిటరీ దేశం అని యెత్తి చూపే మనం ఎంత శాంతి కాముకులమో దీనిని బట్టి తెలుస్తున్నది. ఇంత చేసీ కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని తొలగించగలిగామా, లేదు. 2020 నుంచి కశ్మీర్‌లో టెర్రరిజం నిరాఘాటంగా సాగిపోతున్నది. వందలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారు. టూరిజం దారుణంగా దెబ్బ తిని లక్షలాది మంది ఉద్యోగాలు కొల్పోతున్నారు. ఆపిల్ వ్యాపారం మూతబడిపోతున్నది. గతంలోకి వెడితే 2015 డిసెంబర్‌లో ఆఫ్ఘనిస్తాన్ పర్యటన నుంచి తిరుగు ప్రయాణంలో ప్రధాని మోదీ ఊహించని విధంగా లాహోర్‌లో దిగి అప్పటి పాక్ అధినేత నవాజ్ షరీఫ్‌తో సమావేశమయ్యారు. నవాజ్ మనుమరాలి పెళ్ళికి హాజరయ్యారు. మళ్ళీ అటువంటి సన్నివేశాలను చూడలేమా, రెండు దేశాల మధ్య అతి చేరువ వ్యాపారం తిరిగి వర్ధిల్లదా, ఆయుధాల కొనుగోలుతో దేశాలకు దేశాలు ఆకలి అవిద్య జబ్బుతో, మందుల కరవుతో ఆత్మహత్య మార్గం పట్టడం ఆగదా, శాంతి పుంజం ప్రసరించదా?

# ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది

మొదటిపేజీ తరువాయి

దేవుని గడపలో జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం. ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం. కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పసుపు పండుగ మహానాడు మంగళవారం ఉదయం కడపలో ఆరంభమైంది. ప్రాణ సమాణమైన టీడీపీ కుటుంబ సభ్యులందరికీ స్వాగతం అంటూ కడప మహానాడులో సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రసంగాన్ని ఆరంభించారు. కడప గడ్డపై తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నామని, దేవుని కడపలో జరిగే మహానాడు చరిత్ర సృష్టించబోతోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం. ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం వల్ల కూడా మనకు కలిసి వచ్చింది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. పాలన అంటే హత్య రాజకీయాలు, వేధింపులు, తప్పుడు కేసులు కాదు. విధ్వంసం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రశ్నించిన కార్యకర్తలని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. పీక కోస్తునా చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా కార్యకర్తల్లో అదే జోరు. ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే విజయం సాధ్యమైందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని సీఎం తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం అని, ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిలో ఉండేది. తిరుమల తొలిగడప కడపలో ఈరోజు మహానాడు చేసుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సభ ప్రారంభమైంది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. అని సిఎం చంద్రబాబు అన్నారు. ఉదయం 10 గంటల వరకు ప్రతినిధుల నమోదు కార్యక్రమం జరిగింది. సిఎం చంద్రబాబు పార్టీ సభ్యత్వాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అక్కడ ఏర్పాటు- చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.

# అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం

మొదటిపేజీ తరువాయి

మూడు రోజుల పాటు మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు.ఈ రాష్ట్ర దశ దిశా మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకు మహిళలకు పెద్దపీట వేశాం. రాజకీయ పాఠశాలలో నేను కూడా నిత్య విద్యార్థినే. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా. మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయ గలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి బీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీకి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్త్, హెల్త్, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీ-డపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు' అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్నినిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచి పెట్టు-డులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 10 లక్షల కోట్లు- వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం అని సీఎం చెప్పుకొచ్చారు.

# నాడు పటేల్ మాటలు విని ఉంటే..

## పహల్గాం దాడి జరిగేది కాదు: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్య్రం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# పేదలకు అండగా నిలిచింది తెలుగుదేశమే

మొదటిపేజీ తరువాయి

ఎత్తిన పసుపు జెండా దించకుండా కార్యకర్తలు పార్టీకి కాపలా కాశారు. అందుకు ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. . ఎన్టీఆర్.. పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. తెలుగు వాళ్లు ఎక్కడ ఇబ్బంది పడినా స్పందించేది మన పార్టీనే. ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ఎప్పటికప్పుడు నేతలు, కార్యకర్తలు కష్టపడాల్సిందే. ప్రణాళికలు సిద్ధం చేసి.. మహానాడులో చర్చించి నిర్ణయాలు తీసుకుందాం.



తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ సిద్ధాంతం అని లోకేశ్ తెలిపారు. పేదరికం లేని సమాజం టీడీపీ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో కూడా మార్పు రావాలని, మహానాడు వేదికగా మరో 40 సంవత్సరాలు పార్టీ నడపడానికి కావలసిన అంశాలపై చర్చించాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ సాక్షిగా తల్లులను అవమానించారు. సొంత తల్లి చెల్లిని మెడపెట్టి గెంటేశారు. అర్థమైందా రాజా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. టీడీపీకి ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్తకాదు' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా అని మంత్రి తెలిపారు.

# అవినీతికి పెద్దనోట్లే అడ్డంకి

మొదటిపేజీ తరువాయి

భారతదేశంలో మళ్లీ పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం చలామణిలో ఉన్న రూ.500 నోట్లను కూడా రద్దు చేసి.. ఆర్థిక లావాదేవీలను డిజిటల్‌లోకి పూర్తిగా మారిస్తేనే అవినీతిని రూపుమాప వచ్చన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నర్స్ తీసుకొచ్చాం అని, ఇది ఒక గేమ్ చేంజర్ అని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు 2025లో సీఎం ప్రసంగించారు. అన్నదాతకు రూ.20,000 ఇస్తున్నాం. మూడు విడతలుగా రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు శుభవార్త చెబుతూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం. ప్రభుత్వ పనితీరు పైన కూడా ఎప్పటికప్పుడు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతాం. పనిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. దేశంలో పెద్ద నోట్లు రద్దు చేయండని, డిజిటల్ కరెన్సీ తేవాలని ప్రధాని నరేంద్ర మోడీని కోరా. అన్ని పెద్ద పెద్ద నోట్లు రద్దు చేయాలి, అప్పుడే ఈ దేశంలో పూర్తిగా అవినీతి నశిస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి పూర్తి చేస్తాం. రాయలసీమ సమగ్ర అభివృద్ధి నా బాధ్యత. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఫ్యాక్షన్‌ను అంతం చేశాం. పోయిన ఐదు సంవత్సరాలలో ఇరిగేషన్ కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. హంద్రీనీవా కాలవ పనులు ఏడదిలో పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. కడపలో కొప్పర్తి, కర్నూలులో ఓర్వకల్‌ను పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తా. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతా. దేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా నిలిపేందుకు నిరంతరం పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# ట్యాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించండి

## కమిషనర్ వై.ఓ నందన్





నగర పాలక సంస్థ పరిధిలో ట్యాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. రెవెన్యూ సెక్షన్ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఉదయం 6 గంటల నుంచి రీ సర్వే ప్రారంభించి, కనీసం 50 గృహాలకు సంబంధించిన అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేయాలని, నివేదికలను గూగుల్ షీట్స్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. సచివాలయాల మేరకు నిర్దేశించిన సర్వే రివిజన్ లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు, విధులలో మెరుగైన పనితీరు కనబరచని వారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలలో అలసత్వం వహించిన కార్యదర్శులపై శాఖా పరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, సెక్రటరీ శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ నరేంద్ర, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి,పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలి

- ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.27) జనసముద్రం న్యూస్ రాజాపేట:-** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలనీ,పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని,రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.మంగళవారం రోజున రాజపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు.ఉపాధి హామీలో కొత్త కొత్త జీవోలు,రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వడంలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో పని దగ్గర త్రాగునీరు,నీడకు టెంట్,మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించి నట్లే ఇప్పుడు కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టంలో ఉన్నట్టు సమ్మర్ అలవెన్సు,నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలని కోరారు.ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మనెంట్ చేసి జీతాలు పెంచాలని నర్సింహ కోరారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ వాచర్లను, సీనియర్ మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని,అర్హత ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు.సంవత్సరం మొత్తం పనులు కల్పించాని అన్నారు.పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు,చనిపోతే 10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాని కోరుతూ ఈనెల 30న జరిగే ధర్నాకు ఉపాధి హామీ కూలీలు,పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల రామచంద్రం,ఫీల్డ్ అసిస్టెంట్ దంబడి కనకమ్మ,ఉపాధి హామీ కార్మికులు జాప మల్లేశం,ఎర్వ సవిత,బోనాల బాలలక్ష్మి,కోడేల పద్మ,ముచ్చనపల్లి మౌనిక,కటిక సంధ్య,జాప కృప,బొల్లు కవిత,బోనాల పద్మ,బోనాల అండాలు,వెంకటేష్,ఎర్ల బాల్ రెడ్డి,జాప అనీల్,నాగమణి,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

- ఏపీవో శ్రీ వాణి
- సాతానిగూడెంలో పనుల పరిశీలన..



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో శ్రీవాణి, ఈసీ వెంకటేశ్వర్లు

**కామేపల్లి మండలం జనసముద్రం మే27:** మండలంలోని సాతానిగూడెం పంచాయతీలో జరుగుతున్న పెర్క్యూలేషన్ పాండ్ ల పూడికతీత పనులను ఏపీవో శ్రీ వాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ %ా% ఈ వేసవిలో ఎండల తీవ్రత వల్ల ఉదయం 5.30 గంటలకు పని మొదలు పెట్టి కొలతలు ప్రకారం పని చేసి 10 గంటల సమయానికి పని విడిచి పెట్టాలని అన్నారు. పని వద్ద తాగు నీరు, నీడ, గ్రామం లోని ఏఎన్ఎం సహకారంతో ఓ ఆర్ స్ ప్యాకెట్ లూ, ప్రథమ చికిత్స పెట్టె, వంటివి పని వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా రైతులు బోర్లూ, బావులలో నీరు పుష్కలంగా ఉండటానికి రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం సాతానిగూడెం పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా కు మునగ తోటలను సాగు చెయ్యాలి అని రైతులతో మాట్లాడుతూ మునగ పంట లాభాలు గురించి సూచించారు. రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ,సపోటా కొబ్బరి,సీతాఫలం,దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకంనకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా కామేపల్లి మండల ఏపీఓ శ్రీవాణి కోరారు. ఈ కార్యక్రమం లో ఈసీ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి వెంకట నరసయ్య , సీనియర్ మేటు దొంగల సునీల్, ఉపాధి హామీ కూలీలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

- పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం
- టిఎస్ యుటిఎఫ్ కామేపల్లి మండల కమిటీ పిలుపు
- నమోదు కొరకు ప్రచార జాతా ప్రారంభం





ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు

**కామేపల్లి మండలం జనసముద్రం మే 27:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. మంగళ వారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను స్థానిక యల్లందు రోడ్ నందు జెండా ఊపి చావ.దుర్గా భవాని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి పది రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు - మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని చావ.రవి పిలుపునిచ్చారు. మండలం లో పండితా పురం,కామేపల్లి ముచ్చర్ల గ్రామాల లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార జాతాలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి. నాగేశ్వరరావు, నాయకులు యం నరసింహారావు, నల్లమోతు శ్రీనివాసరావు, జక్కుల వెంకటేశ్వర్లు వేణు, ధర్మసోత్. నాగేశ్వరరావు, పినపాక.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి ఇంటర్వ్యూలు



**జనసముద్రం వెంకటాపురం మే 27:** రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. వెంకటాపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని వెంకటాపురం గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ ఇంటర్వ్యూలు తీసుకున్నారు. అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలనలో అవకతవక జరిగాయి, వారు పెట్టుకున్న యూనిట్ గురించి, ఏమి అడగలేదు వచ్చినవారి దరఖాస్తులు తీసుకొని వాళ్ళని పంపించేశారు. పార్టీ నాయకుడు వచ్చి వాళ్ళ కావాల్సిన వాళ్ళకి మాట్లాడుకున్నారని అసలైన లబ్ధిదారులకు ఇది అందని ద్రాక్ష పండులా ఉందని, ప్రశ్నించిన ఎవరు సరైన సమాధానం ఇవ్వట్లేదని దరఖాస్తుదారులు వాపోతున్నారు. అభ్యర్థుల వివరాలన్నిటిని జిల్లా కమిటీకి పంపిస్తామని, అక్కడ అభ్యర్థులను ఎంపిక చేస్తున్న చేస్తారని తెలిపారు. అభ్యర్థుల సర్టిఫికెట్లను మూడు అంచల ద్వారా పరిశీలన జరిపారు. ఇంటర్వ్యూల కోసం పెద్ద ఎత్తున అభ్యర్థుల తరలి రావడంతో కార్యాలయం ఆవరణ కిక్కిరిసిపోయింది. ఇంటర్వ్యూలు ఉదయం నుంచి సాయంత్రం దాకా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, దరఖాస్తుదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.27) జనసముద్రం న్యూస్** ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో 5లక్షల నిధులతో పలు చోట్ల వేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ 11వ వార్డులో 5 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించడం జరిగింది అని,రానున్న రోజుల్లో ప్రతి వార్డులోని వాడలను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి తప్పకుండ చేస్తానని తెలుపుతూ సంబంధిత కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్ వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,ఉపాధ్యక్షుడు నాగరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు ఖయ్యూం,కడుపొల్ల రాజు,వార్డు ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాలిపేట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు





**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే 27 మెదక్ జిల్లా** చిన్న శంకరంపేట మండలం శాలిపేట్ గ్రామంలో శాలిపేట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు.మొత్తం ఆరు జట్లు ఈ లీగ్ లో పాల్గొంటాయి. అనంతరం పట్లోరి రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహ దారుద్యానికి స్నేహభావం పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయం పోచయ్య, ఐరేని శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజర్లు, గురుపాదం, నాగరాజు, రవి, తిరుపతి, శ్యామ్, రవిగౌడ్, వెంకట్ , శశికాంత్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన



**జనసముద్రం న్యూస్ చిన్న చిన్న శంకరంపేట మండలం మే 27 మెదక్ జిల్లా** చిన్న శంకరంపేట మండలం చేన్నాయపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే టాపర్లుగా నిలిచారని ప్రైవేట్ పాఠశాలలో కంటే మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందుతుందని వారు తెలియజేశారు.

# పారిశుద్ధ్య కార్మికుడిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన డా.ర్యాకల శ్రీనివాస్



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.27) జనసముద్రం న్యూస్** భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు పల్లెపాటి యాదగిరి ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు బలమైన గాయం కావడం జరిగింది.హైదరాబాదులో చికిత్స పొందుతున్న యాదగిరిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకుడు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు

## కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

● తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.27) జనసముద్రం న్యూస్ భువనగిరి:–**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని,ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి పిలుపునిచ్చారు.మంగళవారం రోజున భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి



కార్మికులతో కలిసి ధర్నా జయప్రదం కోరుతూ కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జనవరి నుండి నూతన జాబు కార్డులు ఇవ్వకపోవడంతో అనేక మంది వ్యవసాయ కూలీలు,పేదలు ఉపాధి హామీ పథకంలో పనిచేసే పరిస్థితి లేదని ఇప్పటికైనా ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి నూతన జాబ్ కార్డ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.చట్టంలో వారం వారం డబ్బులు చెల్లించాలని ఉన్న నెల రోజులకు ఒక్క సారి డబ్బులు ఇస్తే కూలీల కుటుంబాలు ఏమి తిని బతకాలని వారు ప్రశ్నించారు.ఇప్పటికైనా వారం వారం డబ్బులు చెల్లించాలని,200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని,పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని,గ్రామపంచాయతీ ద్వారా ఉపాధి కార్మికులకు తాగడానికి నీళ్లు అందించాలని,ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించి పెండింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ ఈ నెల 30న నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య,చొక్కాకుమారి కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు,ఉపాధి హామీ కార్మికులు పుల్లెల శ్రీలత,మెరుగు లక్ష్మమ్మ,గజ్జి కవిత,దేశెట్టి పద్మ,మెరుగు స్వాతి,కొండమడుగు పద్మ,కొండమడుగు కావ్య,పుల్లెల సంతోష,గజ్జి పద్మ,పల్లెర్ల ప్రమీల,అందె మనమ్మ,కొండ భాలమని,బొడ్డు ధనలక్ష్మి,దొమ్మాటి శంకరమ్మ,గడ్డం అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

● జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**జన సముద్రం న్యూస్, కోహెడ, మే 27: ( కోహెడ ప్రసాదరావు )**
సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో 16 రోజులపాటు సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఈనెల 28వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ యాక్ట్ ప్రకారం గా ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తా



రోకోలు సభలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, అలాగే బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే డీజే సౌండ్ వినియోగం పై కూడా ఈ తేదీల్లో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఆమె తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా ఉండడంతోపాటు, శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డీజే సౌండ్ వినియోగముపై నిషేధాజ్ఞలు విధించడం జరిగిందని, మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పోలీస్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ స్పష్టం చేశారు.

## మీ సేవా కేంద్రాలను నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలి...... అదనపు కలెక్టర్ డి.వేణు

**జనసముద్రం న్యూస్ : మే 27 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం రోజు అదనపు కలెక్టర్ డి.వేణు మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సంబంధిత అధికారులు, మీ సేవా కేంద్రాల ఆపరేటర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం మీ సేవ కేంద్రాలలో అవసరమైన పెయింటింగ్, అందిస్తున్న సేవలను వివరించేలా నోటీస్ బోర్డు వివరాలను ఏర్పాటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇతర ముఖ్యమైన



పత్రాల జారీ అంశంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విధులు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మీసేవా కేంద్రాల నిర్వహణ పట్ల ఆపరేటర్లు అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే తహసిల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఎవరైనా ఆకస్మికంగా తనకే నిర్వహించ వచ్చని అన్నారు. మీసేవా కేంద్రంలో ప్రతి సర్వీసు కు ఎంత చెల్లించాలి, ఎన్ని రోజులలో సర్టిఫికెట్ జారీ అవుతుందో వివరాలతో సిటిజెన్ చార్టర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మీ–



సేవా కేంద్ర నిర్వాహకులు సరిగ్గా పని చేస్తే ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని ,ప్రజల నుంచి సిటిజన్ చార్టర్ లో పేర్కొన్న మేరకు మాత్రమే నగదును తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈడిఎం కవిత, మీ సేవా జిల్లా మేనేజర్ విద్యా సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నాలరు.

## మాజీ ప్రధాని స్వాతంత్ర సమరయోధులు పండిత్ జవహార్ లాల్ నెహ్రూ గారి 61వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

● కాంగ్రెస్ సేవాదళ్ పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
భువనగిరి పట్టణంలో మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారి 61వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ గారి చేరస్తాలో ఏర్పాటుచేసిన జవహర్ లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రజాస్వామ్యాన్ని 78 సంవత్సరాల స్వతంత్రం చెక్కుచెదరకుండా కులాలు, మతాలు వర్గాలు, వర్ణాలు ఐక్యతంగా ఉన్నాయంటే జవహర్ లాల్ నెహ్రూ వేసిన బాటలే నేడు చాయి అమ్ముకునే వాడు దేశ ప్రధాని కాగలిగిన అంటే ఆనాడు తొలి దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాబా సాహెబ్ అంబేద్కర్



గారి అధ్యక్షతన జరిగిన రాజ్యాంగ పీఠికనే నిదర్శనం రాజ్యం వేరే వాడే ప్రజాస్వామ్యాన్ని రక్షించే వాడే బక్షించే విధంగా వ్యవహరిస్తున్న తీరును ఆనాటి మహోన్నత స్వతంత్ర పోరాట యోధులు సాగేయులంతా వాళ్ళ ఆత్మలన్నీ ఆవేదన చెందుతున్న అని అందుకు నేటి పాలకులు వారి పరిపాలనలో మార్పు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూ నేటి యువతరం ఆనాడు స్వతంత్ర ఫలాలు అందించిన నాటి తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన పదవి చేపట్టే ముందు దేశం కోసం వారి సంపదలో ఉన్న 98% ఆస్తులను భారతదేశానికి అంకితం చేసి ప్రజాస్వామ్యంలో ఈనాడు ఉన్నటువంటి పార్లమెంట్ భవనం గాని త్రిమూర్తి భవనం గాని ఢిల్లీ నగరంలో ప్రభుత్వ కార్యాలయాన్ని ఆనాడు మోతిలాల్ నెహ్రూ గారి సంపదనే దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ నెహ్రూ గారి కుటుంబీకులే కావున నేటి యువతరం మతం మత్తులో పోకుండా ఈ దేశం కోసం స్వతంత్రం తెచ్చి ఈ దేశ నవనిర్మాణం కోసం ఈ దేశం ఉన్నత శిఖరాలు ఎదిగే విధంగా కృషిచేసిన ప్రణాళికలు వేసిన జవహర్లాల్ నెహ్రూ గారి ఆశయాల కోసం పనిచేయాలని పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శిపిట్టల బాలరాజ్ భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్ టౌన్ ఇంచార్జ్ సోమ రవీందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్స్ వడిచర్లకృష్ణ యాదవ్ పడిగెల ప్రదీప్ కరెంకొండ వెంకటేష్ మార్కెట్ డైరెక్టర్ తాడూరు నరసింహ సీనియర్ మైనార్టీ నాయకులు ఎండి షరీఫ్ చిన్నగారి బలరాం ఎండి అబ్బాస్ వడిచర్ల యాదగిరి చిలువేర్ రమేష్ బెండ ఆంజనేయులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య దర్గా దేవేందర్ చంద్రమౌళి ఉమేష్ ప్రేమ్ కుమార్ ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఈసిఓ నేచురల్ పరిశ్రమను పరిశీలించిన పొల్యూషన్ బోర్డ్ అధికారి

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.27) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో గల ఈసిఓ నేచురల్ పరిశ్రమ నుండి వచ్చు విపరీతమైన దుర్వాసన వలన జనాలు విషవాయువును పీల్చి అనారోగ్యానికి గురవుతున్నారని సోమవారం రోజున కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించి మంగళవారం రోజున పొల్యూషన్ బోర్డు అధికారి వచ్చి పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కవాడపు శివారెడ్డి,దేవాలయ మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్,బాధని ఆంజనేయులు,దండెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి

● తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.27) జనసముద్రం న్యూస్ భువనగిరి:–**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ పథకంలో



జర్నలిస్టులకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.మంగళవారం రోజున జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకము మరియు రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులు అద్దె ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని,ప్రజా సమస్యలపై నిరంతరం ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పిస్తున్న పలు పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్.రషీద్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు



**జనసముద్రం న్యూస్,ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**
బోనకల్ మండలపరిధిలో ని తూటికుంట్ల గ్రామంలో వివిధ ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకొని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, సిఫార్సు ద్వారా మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్ లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు 11 లక్షల విలువ గల చెక్ లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఎంపీ రఘురామ్ రెడ్డి, కృషితో చెక్ లు వచ్చిన సందర్భంగా వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఏ సి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మీనారాయణ, నల్లమోతు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, కన్నేటి సురేష్, గొడుగు కృష్ణ, బోయినపల్లి మురళి, సాదినేని రాంబాబు, బండి వెంకటేశ్వర్లు, చంద్ర వెంకట్రావు,నర్సయ్య శాస్త్రి, చిగులుపాటి కృష్ణ, గాలి కృష్ణ, తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య, తుళ్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులు నిలబడాలి - చదువుల్లో అంతరాలు పోవాలి

● అలుగుబెల్లి నర్సిరెడ్డి
● తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర కమిటీ ప్రచార జాతకు స్వాగతం పలికిన డిండి మండల శాఖ



**జనసముద్రం న్యూస్ మే 27: డిండి :–**
తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో అంతరాలు లేని సమాజం కోసం ప్రజలందరూ పాటుపడాలనే సంకల్పంతో ముందుకు పోతున్న ప్రచార జాత రెండవ రోజు మంగళవారం నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రానికి చేరుకుంది.ఈ ప్రచార జాతకు మండల శాఖ బాధ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంతరాలు లేని విద్య ఏర్పడాలంటే పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా ఇది సాధ్యమవుతుందని అన్నారు. ప్రైవేట్ బడిలలో లక్షలు పోసి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ బడిలో ఎలాంటి ఫీజులు లేకుండా చదువుతున్న పేద విద్యార్థికి అంతరం ఏర్పడుతుంది. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.యఫ్ మండల శాఖ అధ్యక్షులు జి.రామారావు,కోశాధికారి వి.శ్రీను,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ యం.డి ఖాజా రహమతుల్ల,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డి.నారాయణ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ డా' శ్యాంసుందర్, సీనియర్ నాయకులు వి.తిరుపతయ్య,బి.యాదయ్య కార్యకర్తలు ఎం.నాగలక్ష్మి,కె.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల టు ఆదిలాబాద్ వెళ్లే రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలీ

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం**
మే 27 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మంచిర్యాల టు ఆదిలాబాద్ వెళ్లే రహదారి పక్కన ప్రమాదకరంగా



పొంచి ఉన్న భారీ చెట్లను తక్షణమే ఆర్ ఎన్ డబ్ల్యు అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రోడ్డు ప్రక్కన ఉన్న చెట్లను తొలగించాలని జన్నారం మండల ప్రజలు కోరుతున్నారు గత వారం రోజుల క్రితం జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామం వద్ద బైక్ పై వెళుతున్న భార్యాభర్తల పై రోడ్డు ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న భారీ టేకు చెట్టు గాలి దుమారాల వల్ల విరిగి పైన పడటంతో నిండు ప్రయాణం కోల్పోవడం జరిగింది కావున ఇలాంటి ప్రమాదాలకు మరల గురికాకుండా ఆర్ ఎన్ డబ్ల్యు అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించే ప్రక్రియ వెంటనే చేయాలని జన్నారం మండల ప్రజలు కోరుచున్నారు

# ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు వంద శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలను అమలు

- చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద నిరసనలు

**అల్లూరి జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 28**

చింతూరు :- భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చింతూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు 3 సచివాలయం వద్ద ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు 100% ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్. పోడియం లక్ష్మణ్. మల్లం సుబ్బమ్మ. మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏజెన్సీ నిరుద్యోగులకు ఆదివాసులకు 2020లో రద్దయిన జీవో నెంబర్ 3 స్థానంలో మేము అధికారం కు వస్తే ఆదివాసులకు 100% ఉద్యోగ ఉపాధి రిజర్వేషన్ కల్పించే విధంగా మా ప్రభుత్వం ద్వారా ఆదివాసులకు న్యాయం చేస్తామని ఆరోజు





ఎన్నికల హామీ ఇచ్చి ఉన్నారు అన్ని అన్నారు. కానీ మెగా డీఎస్సీ ప్రకటనలో ఏజెన్సీ ఉపాధ్యాయ నియామకల్లో ఎస్టీ జనరల్ రిజర్వేషన్ 06 శాతం మాత్రమే అమలు చేయడం. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 30 ఉపాధ్యాయులు రిజర్వ్ చేయబడినవి. ఎన్నికల సందర్భంగా ఆదివాసులకు ఇచ్చిన 100% ఉద్యోగ రిజర్వేషన్ అమలుపై ఎలాంటి నిర్ణయం చేయకపోవడం ఆదివాసులు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. కావున ఐదవ షెడ్యూల్ ఏరియా 1/70 చట్టం అమలు ఏజెన్సీ ఆదివాసులకి నిరుద్యోగులకు ప్రత్యేకంగా ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా 100% ఉద్యోగ అవకాశాలు ఎస్టీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయింపు ఇవ్వాలి. స్థానిక ఆదివాసులకు 100% ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణ చెయ్యాలి. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేయాలని అన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రం నీ సచివాలయ ఇన్చార్జిల్ కి ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ కూడా మా పై స్థాయి అధికారులకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం కన్నయ్య. నాయకులు పాండు సుబ్బారావు. పాండు నాగార్జున్. కూర భీమయ్య. కనితి సమ్మయ్య. శ్యామల తమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పై అవగాహన సదస్సు

**అల్లూరి జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 28**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లిలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం, విజయభారతి ఆధ్వర్యంలో కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు, దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి మాట్లాడుతూ యోగా ఆసనాల వలన విద్యార్థినీ విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రతను, ఆరోగ్యమును పెంచుకోవచ్చని ఆమె సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న పురస్కరించుకొని ముందుగా వివిధ అవగాహన



కార్యక్రమాలను చేపట్టాలని, అలాగే వాలంటీర్లు మీయొక్క గ్రామాల్లో కూడా యోగా యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలియజేస్తూ వారికి కూడా యోగా ఆసనాలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. అందరూ యోగా ఆసనాలను అలవాటు చేసుకోవడం వలన ప్రతిరోజు ఒక గంట సమయం యోగా గురించి కేటాయించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు అన్ని భాగ్యలకన్న ఆరోగ్యమే మహా భాగ్యం అని ఆమె అన్నారు.2025 జూన్ 21 న " ఒక భూమికి యోగా, ఒక ఆరోగ్యం" అనే థీమ్ తో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించబడుతుంది . ఈ కార్యక్రమంలో కళాశాలలో పి ఎం యుష భవన నిర్మాణ కార్మికులు కూడా యోగా అవగాహన సదస్సులో పాల్గొని ఆసనాల ద్వారా ఉపయోగాల గురించి తెలుసుకొని పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం .విజయభారతి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం . శ్రీనివాస పాత్రుడు మరియు ఎన్. ఎస్. ఎస్. పి. ఓ. ఎస్.వి .ఈశ్వర్, కె పూర్ణ రావు, కె.రవీంద్రబాబు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# డబ్బులు అవసరం ఉందని, జాగా, వడ్డీ ఆశ చూపి కోట్ల రూపాయిలు తీసుకున్నారు

- డబ్బులు అడిగితే బెదిరిస్తున్నారని ఆవేదన
- నాయకులు తమకు అండగా వున్నారని ఎదురు దాడి చేస్తున్నారు
- కోర్టు లో కేసులు వేసిన వాపసు తీసుకోవాలని వేదిస్తున్నారు
- న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏవో కు వినతి

**జనసముద్రం న్యూస్ మదనపల్లె, 27 మే 2025:-**

మదనపల్లి పట్టణం లో వివిధ ప్రదేశాలలో నివాసం వుండే సుజాత, గౌరీ, నాగమణి, నాగ రత్న, పెరవలి నళిని, పద్మప్రియ, లావణ్య, సునీల్ తదితరులు సమూహంగా ఏర్పడి ఒంటరిగా




వున్న మహిళలను గుర్తించి అన్ని విషయాలు తెలుసుకొని ఒక్కొక్కరుగా వచ్చి వారితో స్నేహం గా వుండి తమ ఆర్థిక పరిస్థితులను పూర్తిగా తెలుసుకొని జాగా, వడ్డీ ఆశ చూపి తమ వద్ద నుండి పెద్ద మొత్తం లో డబ్బులు తీసుకొని మోసం చేశారని పలువురు బాధితులు మంగళవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏవో రాఘ వేంద్ర రావు కి పిర్యాదు చేసి న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఇందులో అనురాధ, సుగుణ, సుజాత, శ్రీదేవి, దేవి, నజీనా, ఖాదర్ వలి, భారతి, నవీన్, సరోజమ్మ, లక్ష్మి, ఏకాంబర రెడ్డి, ధనుంజయ, సరస్వతి,సునీత లు బాధితులు వున్నారు. వీరందరు సబ్ కలెక్టర్ దృష్టి కి తమకు జరిగిన అన్యాయం పైన విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు చేసిన మోసాలపైన కోర్టు లో కేసులు వేసి, పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని అయిన వారు కేసులు, పిర్యాదులు వాపసు తీసుకోవాలని ఒత్తిడి తీసుకు రావడం తో పాటు బెదిరింపు లకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 3 కోట్ల 50 లక్షల రూపాయలు వరకు అందరి వద్ద తీసుకొని ఇవ్వకుండా, చెల్లించ లేమని చేతనైంది చేసుకోమని, మాకు రాజకీయంగా నాయకులు అండదండలు ఉన్నాయని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు బాధితులు వాపోయారు. ఎక్కువ మాట్లాడితే అధిక వడ్డీలు తీసుకుంటున్నారని మాపైనే ఎదురు కేసులు పెడతామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. కొందరికి వివిధ బ్యాంకు చెక్కులు ప్రామిసరీ నోట్లు ఇచ్చి డబ్బు తీసుకోవడం జరిగిందని అయితే చెల్లించమని అడిగినప్పుడల్లా కాలయాపన తప్ప ఇచ్చింది లేదన్నారు. దింతో ఒపిక నశించి మాకు ఇచ్చిన చెక్కులను ప్రామీసరీ నోట్ల ను అందరూ కలిసి కోర్టు లో కేసులను వేశామన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి తగిన న్యాయం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## మేడమల్లి పెంచలయ్య నాయుడు

- 1వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక అన్నదానం

**ఓబులవారిపల్లి , జన సముద్రం,న్యూస్ మే 27**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం గేడవారిపల్లె వాస్తవ్యులు రాజంపేట పట్టణం రామ్ నగర్ నివాసులు కీర్తిశేషులు మేడమల్లి పెంచలయ్య నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని శ్రీమతి శ్రీ మేడమల్లి వెంకటసుబ్బమ్మ కుమారుడు మేడమల్లి శ్రీనివాసులు కోడలు లతా మనవరాలు హర్షిని, మనవడు కౌశిక్ నాయుడు చిన్న కూతురు , అల్లుడు లింగుట్ల రమాదేవి లింగుట్ల నాగయ్య నాయుడు మనవడు మనవరాలు లింగుట్ల కౌశిక్ నాయుడు లింగుట్ల హర్షిని అల్లుడు సురేష్ బాబు కుమార్తె శాంత, మనవడు భాను, తనుష్, కుమార్తె రాధమ్మ, అల్లుడు నరసింహ, మనవడు దినేష్ భరత్ , మనవరాలు అమ్ము అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం రామనగర్ నుండి ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు, రాళ్లచెరువు పల్లి గ్రామాల మధ్యన అప్పారావు సర్కిల్ కాశీనగరమునందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేశారు జీవనజ్యోతి ఆనంద నిలయం సందర్శించిన పై వారందరూ ఒక్కొక్కరు ఒక్కొక్క రకం భోజనాలను కోరలను కారా మొదలైనవి వడ్డించి ప్రత్యేక మానవత్వం చాటుకున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు మేడమల్లి పెంచలయ్య వారికి ప్రత్యేక నివాళులు తెలిపారు వారి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇలాగే దాతలు పుట్టినరోజులకు మరియు పెళ్లిరోజులకు మరియు ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన దాతలు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రత్యేకంగా తెలిపారు 9703105755, 8096480915, 9440883354,7893603901,




# పట్టా లు పొందని పోడు భూములు ఉన్న వారి కొరకుధర ఖాస్తు లు స్వీకరణ.

- పథక నిర్వహణ అధికారి ఐ. టి. డి ఏ. చింతూరు అల్లూరి జిల్లా

**జిల్లా ఇంచార్జి, జన సముద్రం న్యూస్ తేది28**



శ్రీ అపూర్వ భరత్, ఐ.ఏ.ఎస్., పథక నిర్వహణాధికారి, ఐ.టి.డి.ఏ., చింతూరు వారి అధ్యక్షతన, ది 28.05.2025. బుధవారం నాడు సమయం మధ్యాహ్నం 3:00 గంటలకు ఐ.టి.డి.ఏ., చింతూరు మీటింగ్ హాల్ నందు పోడు భూముల దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ఇప్పటి వరకు 2006 ముందు నుండి సాగులో ఉండి పోడు భూముల పట్టాలు పొందని వారు ఎవరూ అయిన ఉన్నచో వారూ అందరూ ఈ అవకాశం సద్వియోగించుకోగలరు అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు పేర్కొన్నారు. ఈ దరఖాస్తులను అన్నింటినీ స్వీకరించిన తరువాత అటవీ శాఖ మరియు రెవెన్యూ శాఖల వారితో సమావేశం అదే రోజు నిర్వహించి గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించడం కోసం ప్రణాళిక లు రూపొందించడమ జరుగుతుంది అని పేర్కొన్నారు. చాలా సంవత్సరాల తరబడి పోడు భూములు పట్టాలు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తాను అని ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు చెప్పినారు.

## ఇసుక తవ్వకాలను పరిశీలించిన అధికారులు

**జనసముద్రం న్యూస్ కుక్కునూరు:మే 27**



ఈరోజు తాసిల్దార్ కుక్కునూరురమేష్ మండల సర్వేయర్ కుక్కునూరు పోలీస్ ఇన్స్పెక్టర్ రమేష్ వారి సిబ్బంది తెలంగాణకు మరియు ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కిన్నెరసాని వాగు నందు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ర్యాంపుల్ని పరిశీలించినారు ఆంధ్ర ప్రాంతముగా గుర్తించి వారు వాహనాలు తిరుగుతున్న బాటలను గుర్తించినారు ఇసుక రవాణా చేస్తున్నట్టుగాతెలుసుకొని దానిపై చట్టపరమైన చర్యలు తీసుకునుటకు ఆదేశాలు ఇచ్చి వారి సిబ్బందిని పికెట్ గా నియమించినారు ఇకపై పై విధముగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనదారులను పట్టుకుని వెహికల్ సీజ్ చేసి కేసు లు నమోదు చేస్తామని హెచ్చరించారు

## కడప లో జరుగుతున్న "టీడీపీ మహానాడు" కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల టీడీపీ నాయకులు





**జనసముద్రంన్యూస్, మే 27, పల్నాడు జిల్లా, మాచర్ల**

కడప లో 27.5.2025 మంగళవారం నుండి జరుగుతున్న "టీడీపీ మహానాడు" కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బండ్ల బ్రహ్మం, మాచర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు,కంభంపాటి దానం బాబు, బత్తుల కుమార్, వెలనాటి నరసింహారావు, కామినేని ఆంజనేయులు ఉన్నారు.

# అన్నదానం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 27:**



అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ జన్మదినం సందర్భంగా ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు సౌజన్యంతో మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్న దానం నిర్వహించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జగదీష్ భూత అధ్యక్షులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## పిన్నెల్లి సోదరులపై కేసులు దుర్మార్గం

- పక్కా ప్లాన్ ప్రకారమే పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు
- ఖద్దర్ వత్తిళ్లకు వత్తాసు పలుకుతున్న మాచర్ల పోలీసులు
- గుండ్లపాడు హత్యలు టిడిపి వర్గపోరుతోనే జరిగాయి
- బేషరతుగా పిన్నెల్లి సోదరులపై పెట్టిన కేసు ఉపసంహరించుకోవాలి
- వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 27.**

పక్కా ప్లాన్ ప్రకారమే గుండ్లపాడు హత్యల్లో ఎలాంటి సంబంధం లేని పిన్నెల్లి సోదరులపై మాచర్ల పోలీసులు అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సాక్షాత్తు పల్నాడు జిల్లా ఎస్పీ హత్యల నేపథ్యంలో తోట చంద్రయ్య హత్యతో వైసీపీ కి ఎలాంటి సంబంధం లేదని, ఈ హత్యలు టిడిపి ఆధిపత్య పోరువలనే జరిగిందని చెప్పారని గుర్తు చేశారు. అయినా కేవలం పిన్నెల్లి సోదరులే టార్గెట్గా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ ఖద్దర్ వత్తిళ్లకు వత్తాసు పలుకుతూ వైసీపీ నేతలపై ఖాకీలు అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం పోరాటం చేస్తున్న వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు బనాయించడం సిగ్గుచేటని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి బేషరతుగా పిన్నెల్లి సోదరులపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని లేదంటే వచ్చే రోజుల్లో పోలీసులు వీటన్నింటికీ సమాధానాలు చెప్పాల్సి ఉంటుందని డాక్టర్ అశోక్ కుమార్ హెచ్చరించారు

# ఆయా మండలాలలో భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

● జిల్లాకలెక్టర్ టి. ఎస్. చేతన్

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 27 :-** జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి,జాతీయ రహదారులు,వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ



నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు సంబంధిత అధికారులు కలెక్టర్ కార్యాలయానికి నివేదికల అందజేయాలని ఆదేశించారు. NH 342 ప్యాకేజీ బుక్క పట్నం మండలం బుచ్చైగారిపల్లి భూ సేకరణకు సంబంధించిన పనులపై సమీక్షించారు.ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్యాకేజీ పుట్టపర్తి మండలం అమగొండ పాళం గ్రామం మరియు చెల్లింపు పెండింగ్‌లో సమీక్షించారు.ఎలాంటి పెండింగ్లో లేకుండా సత్వరమే పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు.ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహశీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పెనుగొండ ఆనంద్,పుట్టపర్తి సువర్ణ,కదిరి శర్మ,ధర్మవరం మహేష్ ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్,కే మల్లికార్జునరావు, బి నాగరాజు,గిడ్డయ్య,ల్యాండ్ అక్విజేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ సుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో యోగా భాగం కావాలి

● నేడు పుట్టపర్తి లో యోగా పర్యాటక దినోత్సవం

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 27:-** జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని యోగా చేయడం వలన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని,శారీరక మానసిక ఉల్లాసం లభిస్తుందని పుట్టపర్తి ఆర్ డి ఓ పి.సువర్ణ తెలిపారు.మంగళవారం ఉదయం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా అవగాహన ర్యాలీని ప్రారంభించారు.మునిసిపల్,మెప్మా,డి ఆర్ డి ఏ శాఖల ఆధ్వర్యంలో ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి బయలు దేరి ప్రధాన వీధుల ద్వారా ఆర్టీసీ బస్టాండ్ వరకు చేరుకుంది.ర్యాలీలో పాల్గొన్నవారు యోగ ప్రాధాన్యతను ప్రజలకు తెలిసే విధంగా పలు నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు.ఈ సందర్భంగా ఆర్ డి ఓ



మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా పుట్టపర్తి లో రేపటిరోజున( బుధవారం )ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు విద్యాగిరి రోడ్డు పై పర్యాటక యోగా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాముల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు పర్యాటక మండలి చైర్మన్ టి. ఎస్.చేతన్ ఆదేశాల మేరకు పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతిఒక్కరూ యోగపై అవగాహన కలిగి చైతన్య వంతులు కావాలని కోరారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకొవచ్చునని సూచించారు. బుధవారం పుట్టపర్తి లోనే విద్యాగిరి రోడ్డుపై జరగనున్న పర్యాటక యోగా దినోత్సవ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజంతం చేయాలని ఆర్ డి ఓ పి.సువర్ణ కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డిఆర్ డి ఏ పిడి నర్సయ్య,తహశిల్దార్ కళ్యాణ్ , మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయభాస్కర్ పర్యాటక మేనేజర్ ప్రతాపరెడ్డి, డి ఆర్ డి ఏ, మెప్మా,సచివాలయ ఉద్యోగ సిబ్బంది, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత శిల్పి నెహ్రూ వర్ధంతి కదిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలమత్తూరు మోహన్ గాంధీ

**కదిరి, జనసముద్రం న్యూస్, మే 27:-** నెహ్రూ వర్ధంతి సందర్భంగా కదిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలమత్తూర్ మోహన్ గాంధీ, ఖుదా బకాష్ అష్రఫ్,బాబా మహోన్నత నాయకుడి అమర సేవలను స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిలమత్తూరు మోహన్ గాంధీ మాట్లాడుతూ నెహ్రూ ఆశయాలను సాకారం చేస్తూ,ఆయన కలల సమతా భారతాన్ని నిర్మించడమే మనందరి కర్తవ్యం! భారత స్వాతంత్ర్య సమరంలో తన జీవితంలోని అమూల్యమైన 9 సంవత్సరాలను జైలు గోడల మధ్య గడిపి దేశం కోసం అసమాన త్యాగం చేసిన స్వాతంత్ర్య యోధుడు, భారతరత్న దేశ తొలి ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్



నెహ్రూ అని కొనియాడారు.ఈ దేశానికి స్వేచ్ఛను సమకూర్చాము,కానీ ఇది మొదటి అడుగు మాత్రమే మన లక్ష్యం ఈ దేశ ప్రజల హృదయాలలో స్వేచ్ఛ జ్వాలను రగిలించడం అని ఆయన పలికిన మాటలు ఈ రోజున కూడా ప్రతి భారతీయుడి గుండెలో స్ఫూర్తిని నింపుతున్నాయి.నెహ్రూ కేవలం రాజనీతిజ్ఞుడు మాత్రమే కాదు ఆయన ఒక దార్శనికుడు,సమాజ సంస్కర్త, ఆధునిక భారతదేశానికి పునాది వేసిన గొప్ప శిల్పి భారత రాజ్యాంగ నిర్మాణంతో ప్రజాస్వామ్యానికి బలమైన ఆధారం ఇచ్చారు. పత్రికా స్వేచ్ఛ,వాక్ స్వాతంత్ర్యం,సమానత్వం, రిజర్వేషన్ల ద్వారా సామాజిక న్యాయం,ఫెడరల్ వ్యవస్థ, పంచవర్ష ప్రణాళికలతో ఆర్థిక స్వావలంబన,నాగార్జున సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులతో వ్యవసాయ విప్లవం,ఐఐటీ, ఐఐమ్, ఏ ఐ ఐ ఎంఎస్, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీ యూనివర్సిటీ) వంటి ప్రపంచ స్థాయి విద్యా,వైద్య సంస్థల స్థాపన ద్వారా విజ్ఞాన భారతాన్ని తీర్చిదిద్దారు.ప్రజాస్వామ్యం అనేది కేవలం రాజ్యాంగం కాదు, అది ఒక జీవన విధానం అని ఆయన నమ్మారు ఆచరించారన్నారు.

# చౌక ధర దుకాణాల వద్దనే రేషన్ పంపిణి

● జిల్లా జాయింట్ కలెక్టర్ :అభిషేక్ కుమార్

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 27:-** ఆంధ్ర ప్రదేశ్ వారి ఉత్తర్వుల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాప్ ల ద్వారా రేషన్ పంపిణీని పునఃప్రారంభించనున్నారు. జూన్ 1 నుండి రేషన్ సరసమైన ధరల దుకాణాల (ఎఫ్ పీ ఎస్) ద్వారా మాత్రమే సరఫరా చేయబడుతుంది. ఇవి ప్రతి నెల 1 నుండి 15 వరకు తెరచి ఉంటాయా అని జిల్లా సంయుక్త కలెక్టర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 5,66,057 రేషన్ కార్డులు కలిగిన రేషన్ కార్డుదారులు అందరు రేషన్ ను జూన్ 1 నుండి రేషన్ షాప్ లోనే నిత్యవసర సరుకులు తీసుకోవాలని తెలిపారు.

**జిల్లా సంయుక్త కలెక్టర్ వారి సూచనలు:-**

1. సత్యసాయి జిల్లాలోని ఎఫ్ పీ ఎస్ డీలర్లు అందరు ప్రతి నెల 1 నుండి 15 వరకు తెరచి రేషన్ పంపిణి చేయాలి . 2. ఎఫ్ పీ షాపు డీలర్లు సరఫరా చేసిన ఈసీ ల కోసం కార్డ్ హోల్డర్ల నుండి అదనపు వసూలు చేయకూడదు, యూ పీ ఐ చెల్లింపును ఉపయోగించాలి. 3. సరసమైన



ధరల దుకాణ డీలర్లు కార్డుదారులకు అర్హత ప్రకారం పూర్తిగా వస్తువులు జారీ చేయబడతాయని నిర్ధారించుకోవాలి మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువ బరువు ఉండకూడదు. 4. దుర్బల లబ్ధిదారుల కోసం వాట్సాప్ గ్రూపులు: ఎఫ్ పీ ఎఫ్ డీలర్లు ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్లు (65o) మరియు శారీరకంగా వికలాంగులైన కార్డ్ హోల్డర్ల కోసం పంపిణీ షెడ్యూల్‌లను సమన్వయం చేయడానికి మరియు కమ్యూనికేట్ చేయడానికి ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి, సమర్థవంతమైన సేవను అందించాలి . 5. సీనియర్ సిటిజన్లు (65o) మరియు శారీరకంగా వికలాంగులైన కార్డుదారులకు ఎఫ్ పీ షాప్ డీలర్లు ఆ కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయవలెను. జిల్లా సంయుక్త కలెక్టర్ జిల్లాలోని రేషన్ కార్డుదారులు అందరికి రేషన్ పంపిణి ని ఎఫ్ పీ షాప్ లు ద్వారా పునఃప్రారంభం నేపథ్యంలో ఎటువంటి అంతరాయము లేకుండా అందించేలా సకాలములో చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లు మరియు మండల సహాయ పౌర సరఫరా అధికారులు మరియు రేషన్ సరసమైన ధరల దుకాణాల (ఎఫ్ పీ ఎస్) డీలర్లు కు ఈ సూచనలు తప్పక పాటించాలని జాయింట్ కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

# కదిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖుదబకష్ ఆశ్రాఫ్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

**కదిరి, జనసముద్రం న్యూస్, మే 27:-** కదిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖుదబకష్ ఆశ్రాఫ్ ఆధ్వర్యంలో జోహార్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మన తొలి ప్రధానమంత్రి మరియు ఆధునిక భారతదేశ రూపశిల్పి...అనేక ఆర్థిక విధానాలు మరియు పారిశ్రామిక సంస్థల ద్వారా దేశాన్ని ఉన్నత శిఖరాలకు నడిపించిన దార్శనికుడు. ఐఐటీ లు, ఐఐఎమ్ లు,ఏ ఐఐమ్ లు, డి ఆర్ డి ఓ మరియు భారతదేశ



పారిశ్రామిక అద్భుతాలు వంటి ఆధునిక భారతదేశ దేవాలయాలు నుండి భారతదేశం అణు మరియు అంతరిక్ష పరిశోధనలలోకి అడుగుపెట్టే వరకు,భారతదేశ పరాక్రమం అపూర్వమైన పరిమాణానికి విస్తరించింది ఆయన ఆధ్వర్యంలోనే నేడు,భారతదేశాన్ని ఒక ప్రముఖ,ప్రపంచ శక్తిగా ప్రపంచ వేదికపైకి తీసుకువచ్చిన ఘనత జవహర్లాల్ నెహ్రూ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇందాదుల్లా ఖాన్ ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి,బీసీ నాయకుడు డేరింగ్ ఈశ్వరప్ప,కొండగ మాల ఫయాజ్,వెల్డర్ బావ షేక్, ఇర్ఫాన్,సాధిక తదితరులు పాల్గొన్నారు.

# శైవ క్షేత్రం లో యోగా శిబిరం ఏర్పాటు. కలెక్టర్ పి అరుణ్ బాబు.



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 27.** పల్నాడు జిల్లా , కోటప్పకొండ శైవ క్షేత్రంలో నేడు జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర 2025 పేరట యోగా అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు. కోటప్పకొండ శైవ క్షేత్రంలో నేడు ఉదయం 6.30 గంటల నుండి 8.30 వరకు కోటప్పకొండ శైవ క్షేత్రం వద్ద విశాలమైన పకృతి వాతావరణంలో యోగా శిబిరం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు , అధికారులు, స్థానిక ప్రజలు మరియు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు అని తెలిపారు.

# యోగా స్ట్రీట్ గా కలెక్టర్ క్యాంపు కార్యాలయం రోడ్డు

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 27.** యోగాంధ్ర మాసోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం రోడ్డుకు యోగా స్ట్రీట్ గా నామకరణం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకూ ప్రతి రోజూ ఉదయం వివిధ శాఖల ఆధ్వర్యంలో యోగా స్ట్రీట్ నందు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ది 27.05.2025 ఉదయం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సామూహిక యోగా నిర్వహించడం జరిగిందన్నారు.



# జవాన్ సమస్యపై కిసాన్ ఖండన

● జవాన్ చౌడేస్ చెప్పిన మాటలన్నీ అవాస్తవమని తెలిపిన అన్న

● జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించి సమన్యాయం చేయాలని కోరిన రైతు లక్ష్మీనారాయణ




**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్,మే27 :-** గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ రాగిమేకలపల్లికి చెందిన ఆర్మీ జవాన్ చౌడేష్ భూ సమస్యపై చెప్పిన మాటలు పూర్తిగా అవాస్తవమని తన సొంత పెదనాన్న కుమారుడు( అన్న ) లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం పుట్టపర్తి లోని కలెక్టరేట్ కి వచ్చిన ఆయన కలెక్టర్ చేతన్ ని కలిసి భూ సమస్య గురించి వినతిపత్రం అందించారు.దీనికి సంబంధించిన పత్రాలు సైతం కలెక్టర్ కి అందించారు.ఈ సందర్భంగా రైతు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...జవాన్ చౌడేష్ చెప్పినది అపద్ధమని తెలిపారు.రాగిమేకలపల్లి పొలంలోని సర్వేనెంబర్ -11లో 10 ఎకరాల భూమి తమ తాతల ఆస్తి అని తెలిపారు. ఈ సమస్యలో రాజకీయ పార్టీల ప్రమేయం లేదన్నారు. జవాన్ చౌడేష్ అక్రమంగా 5.06 ఎకరాల భూమిని రిజిస్టర్ చేయించుకోవడం జరిగిందన్నారు.న్యాయంగా భాగ పరిష్కారాలు చేసుకోకుండా తమకు తెలియకుండా ప్రధాన రహదారి వెంబడి ఉన్న భూమిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఇలా చేయడం వల్ల రైతునైన తాను పూర్తిగా నష్టపోయానని ఆవేదన చెందారు.ఒక జవాన్ అయ్యుండి ఇలాంటి పని చేయడం దారుణం అన్నారు. రైతుని మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని కన్నీరు పెట్టుకున్నారు.కలెక్టర్ స్పందించి న్యాయంగా తమకు భాగ పరిష్కారాలు చేస్తే తనకు కూడా ఎటువంటి అభ్యంతరం లేదని రైతు లక్ష్మీనారాయణ తెలిపారు.

# పసుపు సైన్యం పండుగ మహానాడు ది 2025 కార్యక్రమంలో పాల్గొన్న జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.

**జనసముద్రం న్యూస్ , మాచర్ల మే 27.** కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని పబ్బాపురం సమీపంలో పసుపు సైన్యం పండుగ మహానాడు -2025 అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మహానాడు వేదికపై పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ , రాష్ట్ర, జాతీయ స్థాయి అతిరథ, మహారథుల కలసి పాల్గొని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు కి ఘనంగా నివాళులర్పించడం జరిగినది.

# టీజేఎఫ్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు అందరూ తరలిరండి

- ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్
- సభకు జర్నలిస్టులందరూ రండి తరలి రండి...
- 25 వసంతాలు పూర్తి చేసుకున్న వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరిలో రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన యాదాద్రి జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ

ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ (పిజెఎఫ్ ) 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజేఎఫ్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభనకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని టియూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి



దుడుక రామకృష్ణ లు పిలుపునిచ్చారు.

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆనాటి సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ గారి నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటు చేసుకొని జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం

ఆనాడు ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గౌరవ అల్లం నారాయణ సార్ గారి నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభను హైదరాబాద్ జల విహార్ ఆడిటోరియంలో 31 మే 2025న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నారని, ఈ సభను విజయవంతం చేయడానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు కదలి రావాలని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంధ మల్ల రాజు, ఆసంఘం రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖాజా, నీల కిరణ్, బూడిద శ్రీహరి, కేతావత్ తిరుపతి నాయక్, జిల్లా నాయకులు హమీద్ పాషా, గడ్డమీది చంద్రం గౌడ్, జి సంజీవరావు, నర్సింగరావు, కన్నే కంటి శ్రీనివాసచారి, భువనగిరి మండల అధ్యక్షుడు కురిమిండ్ల రాజు గౌడ్, బోయిన మల్లేశం, పిన్నింటి బలరాంరెడ్డి,దండు కృష్ణ, సురుపంగ కుమారస్వామి, ఆలేరు మండల అధ్యక్షుడు గుండు మహేందర్, చెన్రాజు శేఖర్, పిట్టల రమేష్, బూడిద రిషికేష్, చుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేతల కుటుంబాలకు చీఫ్ వీప్ మహేందర్ రెడ్డి పరామర్శ

- కోటబాస్పల్లిలో నర్సమ్మకు నివాళులు
- మాజీ ఉప సర్పంచ్ కి శ్రద్ధాంజలి
- విశ్రాంత ఉద్యోగి మరణంకు సంతాపం

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 28)**

తాండూరు నియోజకవర్గంలో మృతుల కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర చీఫ్ వీపీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరమర్శించారు. మంగళవారం తాండూరు మండల సీనియర్ నాయకుడు కోటబాస్పల్లి గ్రామనికి చెందిన సాయిరెడ్డి సతీమణి ఇటీవలే కన్ను మూసిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర చీఫ్ వీపు మహేందర్ రెడ్డి కోటబాస్పల్లి లోని వారి నివాసానికి వెల్లి నర్సమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సాయిరెడ్డి కుమారులు వీరేంధర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.ఆదేవిధంగా యలల్ మండలం కిస్టాపూర్ గ్రామానికీ చెందిన మాజి ఉప సర్పంచ్ పెండ్యాల రామయ్య అనరోగ్యంతో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి రామయ్య పార్థివ



దేహానికి పూలమాల వేసి అంజలి గతించారు

బషీరాబాద్ మండలం నీళ్లపల్లి గ్రామనికి చెందిన విశ్రాంతి ఉద్యోగి సీనియర్ నాయకుడు నర్సిములు స్వర్గస్తులు కావటంతో వారి నివాసానికి వెల్లి నర్సిములు పార్థివ దేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు.చీఫ్ వీప్ మహేందర్ రెడ్డి వెంటటీపీసీసీ సనన్వయకర్త కర్ణం పురుషోత్తమరావు, డాక్టర్ సంపత్ కుమార్, మాజి జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, బీదర్ రాజశేఖర్,బీర్కట్ రఘు,భగవాన్, సిద్దు, గ్రామ నాయకులు అంజిలప్ప, కొండాపురం వెంకటయ్య,పల్లె శ్రీనివాస్,పెంటప్ప,బసప్ప,వడ్డే వెంకటయ్య తధితరులు ఉన్నారు.

# తాండూరులో జాబ్ మేళా ని జయప్రదం చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## ముఖ్యమంత్రి సంకల్పం మేరకు జాబ్ మేళా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 28)**

ఉద్యోగ మేళ ద్వార నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.ఈ నేల 29 నా తాండూరులో స్టానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళా పై జిల్లా కలెక్టరేట్లో సనన్వయ కమిటీ సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఉద్యోగ మేళాలతో యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని అన్నారు.తెలంగాణ ఉపాధి కల్పన మార్కెటింగ్ మిషన్ సహకారంతో ఎల్లుండి గురువారం తాండూరు వినాయక కన్వెన్షన్ హాల్ లో మేఘా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని



తెలిపారు.50 కంపెనీలతో 10 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఉద్యోగం మేళా లో మౌళిక వసతులు కల్పించాలన్నారు.అదేవిదంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికి ఉద్యోగాలు కల్పించాలని సంకల్పం స్ఫూర్తితో వినాయక కన్వెన్షన్ హాల్ లో ఎల్లుండి గురువారం మెగా జాబ్ మేళాను ఎర్పాటు చెయ్యడం జరిగింది అన్నారు.ఇలాంటి ఉద్యోగ మేళాలతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోఅందరికో మేలు జరుగుతుందన్నారు. జాబ్ మేళా ను జయప్రదం చేసేందుకు అందరు బాగస్వాములు కావాలన్నరు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్,ఈజీఎంఎంకృష్ణన్,జేడీఎం సతీష్, తాండూరు సీడీపీవో శ్రీలత, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి:- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

**జనసముద్రం న్యూస్,**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

జిల్లాలోని భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు, 14 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రాబోయే 20 రోజుల్లోపు 8 భవిత కేంద్రాల్లో టాయిలెట్లు, వాష్ రూమ్ లు ఏర్పాటుచేయాలన్నారు.ఆకర్షణీయ పెయింటింగ్ వేయాలన్నారు. కేంద్రానికి కావాల్సిన పరికరాలు సమకూర్చాలన్నారు. ఎంత మంది




పిల్లలకు రవాణా సౌకర్యం కావాలో గుర్తించి, రవాణా సౌకర్యానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో బడి బాట కార్యక్రమం పకడ్బందీగా కార్యాచరణ చేయాలన్నారు.జీరో నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటింటికివెళ్లి,తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనపై చైతన్యం తేవాలన్నారు. పాఠశాలల్లో మిగులు వసతుల కల్పన పనులు వెంటనేచేపట్టాలన్నారు.రిపెయింటింగ్, టాయిలెట్లు, సుందరీకరణ పనులు ఉంటే బడి బాట కార్యక్రమానికిముందే చేపట్టాలన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.రుచి శుచికరమైన భోజనం పిల్లలకు అందేలాచూడాలన్నారు. సిబ్బంది, పిల్లలతో కలిసి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలోజిల్లావిద్యాశాఖఅధికారిఎస్.సత్యనారాయణ , సీఎంఓ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు

- ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు తాండుర్ బిఆర్ఎస్వి నేతలు
- రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కేసులో కోర్టుకు హాజరు

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 28)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన ఉద్యమంలో ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని తాండుర్ బిఆర్ఎస్వి నేతలు స్పష్టమ్ చేసారు.గత యెడాది ఆగస్ట్ 2న కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుల్లో విఫలం అయిందని ఆరోపిస్తు బిఆర్ఎస్వి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు.

.ఇందుకు గాను అప్పట్లో బిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, దత్తాత్రేయరావు,రజాక నర్సిములు,జిల్లా అధికార ప్రతినిధి వినోద్ కుమార్ పై కేసులు నమోదు అయ్యాయి.

తాజాగా సమన్లు అందుకున్నవారుమంగళవారం కోర్టులోహాజరైయ్యారు.అనంతరంవారు మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం ప్రజల పక్షాన ఉంటుందన్నారు.కాంగ్రెస్ దొంగ హామీలు ఇచ్చి మోసం చెస్తుంధని ప్రశ్నించినందుకు కేసులు నమోదు చేయించడం అమానుషం అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పాలనను ప్రజాలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు.ప్రజా సమస్యలపై జరుగుతున్న పోరాటంలో ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ తరపున




పోరాటం ఆగదని అన్నారు.

# “ప్యారమౌంట్ అచీవ్‌మెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్”అవార్డు అందుకొన్న డా. సందీప్ కుమార్




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మే 28:**

నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ మరియు సిటిజెన్ టైమ్స్ దినపత్రిక ఎడిటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నడా.కంచర్ల సందీప్ కుమార్‌కు “ప్యారమౌంట్ అచీవ్‌మెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్” గౌరవం లభించింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ, బాధ్యతాయుత జర్నలిజం, ప్రజలలో అవగాహన పెంపు వంటి రంగాలలో ఆయన చేసిన అపారమైన కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందించారు.

డా. సందీప్ వినియోగదారుల హక్కుల కోసం చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, సేవా దృక్పథం, నిరంతర ప్రచారం ద్వారా వేలాది మంది పౌరులను శక్తివంతం చేయడమే కాకుండా, సమాజంలో బాధ్యతాయుత పాత్ర వహించడంలో తనదైన ముద్ర వేసారు.

డా. సందీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ఈ గౌరవం నన్ను మరింత బాధ్యతతో పనిచేయాలన్న సంకల్పానికి దారితీసింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం నా సేవలు నిరంతరం కొనసాగిస్తాను” అని తెలిపారు.

# వీఆర్వో శిబ్యాల సంజీవయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించిన రాష్టటిడిపి కార్యానిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 28**

రాయచోటి రూరల్ మండలం సిద్ధారెడ్డిగారిపల్లె శిబ్యాల గ్రామం అన్నమయ్య జిల్లా మంగళవారం రోజు రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామం సిద్ధారెడ్డిగారిపల్లెలో శెట్టిపల్లె గ్రామం వీఆర్వో గా పనిచేస్తున్న శిబ్యాల సంజీవయ్య గారు అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళలు అర్పించివారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

# ఉపాధిహామీ పథకం సిబ్బందిపై వేటు

**గాలివీడు జనసముద్రం న్యూస్ మే 28**

గాలివీడు మండలం ఉపాధిహామీ పథకం పనుల అమలులో అక్రమాలకు పాల్పడిన సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో జవహర్ బాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి కొందరు సిబ్బంది అవకతవలకు పాల్పడినట్లు గుర్తించిందన్నారు. నివేదికల ఆధారంగా ఈసీతో పాటు అయిదు మంది సాంకేతిక సిబ్బంది, ముగ్గురు క్షేత్ర సహాయకులను సస్పెండ్ చేసినట్లు




పేర్కొన్నారు. వారిలో కొర్లకుంట, వెలిగల్లు, గుండ్లచెరువు గ్రామాల క్షేత్ర సహాయకులున్నారు. వారంలోపు వివరణ ఇవ్వాలని డ్వామా పీడీ వెంకటరత్నం ఆదేశాలు జారీ చేశారన్నారు.



# 29న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు

**రామాపురం జనసముద్రం న్యూస్ మే 28**

29వ తేదీ గురువారంఉదయం 10:30కు గువ్వల చెరువు దగ్గర నుండి కడపమహానాడు వరకు జరిగే బైక్ ర్యాలీలో. రాయచోటి నియోజకవర్గం లో ఉన్న.6 మండల నుంచి ప్రజలు, కార్యకర్తలు అభిమానులు నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు వేలాదిగా తరలివచ్చి మహానాడు ను జయప్రదం చేయాలని తెలిపారు.

# మహానాడు సందర్భంగా పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి

**కడప, జనసముద్రం న్యూస్ మే 28:**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం కడప పట్టణంలోని రింగ్ రోడ్డు సర్కిల్, ఆర్టీవో కార్యాలయ సమీపంలో సహచర మంత్రులు మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, లతో కలిసి వాహన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి లక్షల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పార్కింగ్ కు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఆర్టీవో కార్యాలయ సమీపంలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

వాహనాల పార్కింగ్ కు సంబంధించి ఆర్టీవో కార్యాలయ



అధికారులు, సిబ్బంది సహకరించాలని మంత్రివర్యులు వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాతంగి ఆశ్రమం వద్ద బోర్ వేయించిన ప్రతిభా జూనియర్ కాలేజీ శివ గంగిరెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 28**

లక్కిరెడ్డిపల్లి మండలం దొరిచెరువు దక్షిణం వైపునున్న మాతంగి ఆశ్రమం 29వ తేదీన ప్రారంభమవుతున్న శుభ సందర్భంగా రాయచోటి ప్రతిభ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ శివగంగ రెడ్డి అక్కడికి వచ్చే భక్తుల కోసం త్రాగునీరు కొరకు బోర్ వెయ్యగా పాతాళ గంగమ్మ భూమిపైకి పరుగులు పెడుతూ వచ్చింది అక్కడికి వచ్చిన భక్తులందరూ జరగబోవు మాతంగి పీఠం యజ్ఞం కోసం సాక్షాత్తు గంగమ్మ తల్లి విధంగా వచ్చిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు పీఠాధిపతి మరియు భక్తులందరూ, బోర్ వేయించిన శివలింగ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు

# చంద్రమోహన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. హే రే కార్ చంద్రమోహన్ ఇటీవల మరణించారు వారి కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆరెకటిక సంఘం అధ్యక్షుడు హీరే కార్ శ్రీను గారి ఆధ్వర్యంలో పదివేల రూపాయలు 10.000 ఆర్థిక సాయం చేయడం జరిగింది వారి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని చెప్పడం జరిగింది కార్యక్రమంలో శేఖర్ శ్రీకాంత్ టిల్లు నర్సింగ్ జయరాం రాము నరేష్ కమల్ తదితరులు పాల్గొన్నారు.



